శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## విష్ణాలయంలో ధ్వజారోహణ పూజలు



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ భూ సమేత లక్ష్మీకాంత స్వామి (విష్ణాలయం) పంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజారోహణ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. వాకాని సాయిభరద్వాజ్ ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపక అర్చకులు నారాయణం రామాచార్యులు, ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్‌ల పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మల్లికార్జున, ఆనందాచారి, నల్లూరు మనోజ్, మాలకొండారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై కోదండరాముడు



**బుచ్చి ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి వారి సన్నిధిలో ఏకాంతంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు గరుడవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని గజమాలలతో అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

### -తొలిరోజు గైర్హాజరైన 313మంది విద్యార్థులు

### -పరీక్షాకేంద్రాలను తనిఖీచేసిన డిఈఓ గంగా భవాని



**నెల్లూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త-విద్య** సోమవారం జిల్లా వ్యాప్తంగా పది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 172 పరీక్షాకేంద్రాల్లో ఉదయం 9.30 నిముషాల నుండి ప్రారంభమైన ఈ పరీక్షల్లో తొలిరోజు తెలుగు, ఉర్దూ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో 27708మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 27395మంది హాజరైయ్యారు. 313మంది విద్యార్థులు పరీక్షలకు గైరా హ్జరైయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని పరీక్షలు నిర్వహిస్తున్న కస్తూరిదేవి ఉన్నత పాఠశాల, సుంకుచెంగన్న మున్సిపల్ ఉన్నతపాఠశాల, ఈఎస్ఆర్ఎం, లిటిల్‌ఏంజల్స్, మూలాపేట బాలికల ఉన్నతపాఠశాల, తదితర 10 కేంద్రాలను తనిఖీచేసి సిబ్బందికి తగినసూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా పరీక్షల న్విహణకు అవసరమైన అన్నీ ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. పరీక్షలు జరుగుతున్న అన్నీ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

సమస్యాత్మక కేంద్రాల్లో అవాంచనీయ సంఘటలను జరుగకుండా పరిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేశామని, నిబంధనలకు విరుద్దంగా ప్రవర్ ్తంచిన పాఠశాలల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దుచేస్తామనిహెచ్చరించారు. విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు నిర్ణీతసమయంలో చేరుకునేందుకు దూర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీతో చర్చించి ప్రత్యేక బసు ్సలను ఏర్పాటుచేయించామన్నారు. వేసవిని దృష్టిలోఉంచుకుని అన్నీ కేంద్రాల్లో మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె కోరారు. కాగా ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షాకేంద్రాలోని అనుమతించబోమన్న అధికారుల అల్టిమేట్టం ఉండటంతో విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. అలాగే ఆలయాలు, మసీదు, చర్చిలు విద్యార్థులతో కిటకిటలాడాయి. పరీక్షలకు హాజరైయ్యే ముందు వారి ఇష్టదైవానికి విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.









## ప్రజల్లోకి వెళ్లండి..పనితీరు మార్చుకోండి





**నెల్లూరు, ఏప్రిల్3, ప్రభాతవార్త** సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి.ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లండి...పనితీరు మార్చుకున్న వారే నాతోనే ప్రయాణం ఉంటుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ నేతలకు ఉపదేశించారు.సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయంలో వైసీపీ నేతలు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,జిల్లా అధ్యక్షులు,రీజనల్ కోఆర్డినేటర్ల తో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతం కంటే విభిన్నంగా నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.ఆగస్టు 30వరకు నేతలు ఏమి చేయాలో స్పష్టంగా సమావేశంలో చెప్పారు.ఈ నెల 7నుంచి జగనే మా నమ్మకం అంటూ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.ఏప్రిల్ 14నుంచి జగనన్న చెప్పేంద్దాం అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడకుం డానే పరోక్షంగా పలు సూచనలు చేశారు.87శాతం మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఇది ఈ ఏడాదిలో ప్రజల వద్దకు వెళ్లి తెలియజేసి వారి మన్ననలు పొందాలని ముఖ్యమంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కందుకూరుతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు,రీజనల్ కోఆర్డినేటర్,జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు పార్లమెంట్,రాజ్యసభ సభ్యులు,సమన్వయ కర్తలు,మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరైయ్యారు.ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన పరాభవం తదితర అంశాలను మాట్లాడతారని భావించి నేతలందరూ ఈ సమావేశానికి హాజరుకావడం జరిగింది.అయితే ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో జరిగిన సమావేశంలో కేవలం అన్ని ప్రాంతాల నేతలను దృష్టిలో పెట్టుకుని ప్రసంగం కొనసాగింది.అయితే కొత్త తరహాలో చేపట్టబోయే కార్యక్రమాలను కార్యకర్తల నుంచి మంత్రుల వరకు ప్రజల్లో ఉండాలని జగన్ చెప్పడంతో జిల్లా నేతలు ఇక నుంచి కార్యక్రమాలు చేపట్టబోతున్నారు.

**జిల్లా నేతలతో సమావేశం వాయిదా**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో జిల్లా నేతల సమావేశం వాయిదాపడింది.ముగ్గురు ఎమ్మెల్యేలపై వేటు పడటం

,ఎవరెవరు అసంతృప్తిగా ఉన్నారో వారిని గుర్తించి బుజ్జగించే కార్యక్రమం చేపడతారని అనుకున్నారు.ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని వైసీపీ ఆదిష్టానం ఒకటికి రెండుసార్లు నేతలకు వర్తమానం పంపారు.ప్రత్యేక సమావేశం జరుగుతుందని భావించి కందుకూరుతో పాటు ఉమ్మడి జిల్లాలోని శాసనసభ్యులు,ఇన్‌చార్జిలు,రాజ్యసభ సభ్యులు హాజరుకావడం జరిగింది.కీలకమైన భేటీ ఉంటుందని భావనతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వయంగా అందరికీ ఫోన్లు చేసి రమ్మనడంతో అందరూ హాజరైయ్యారు.అయితే ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కడప జిల్లాకు హుటాహుటిన వెల్లడంతో ఈ భేటీ వాయిదా పడింది.సీఎం ప్రసంగం విని ఎవరికి వారు వెనుతిరిగారు.

**డిఎల్ రవీంధర్‌రెడ్డితో ఉదయగిరి ఎమ్మెల్యే భేటీ.....**

కడప జిల్లా మాజీమంత్రి డిఎల్ రవీందర్‌రెడ్డిని ఉదయగిరి ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కలిసారు.ఖాజీపేటలోని ఆయన స్వగృహానికి చంద్రశేఖర్‌రెడ్డి వెళ్లి దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు.సోమవారం జరిగిన ఈభేటీ జిల్లాలో చర్చనీయాంశమైంది.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్3,ప్రభాతవార్త** వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈసందర్భంగా జాయింట్ కలెక్ట ర్ సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ఒకసారి వచ్చిన అర్జీలు మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలన్నారు.లేని పక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టంగా సంబంధిత అధికారులకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డిఆర్‌డిఎ డ్వామా, ఏపీఎంఐపీ,గృహనిర్మాణ సంస్థ పీడీలు సాంబశివరెడ్డి, వెంకటరావు,శ్రీనివాసులు, వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డల సంరక్షణే ధ్యేయం



**నెల్లూరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త-వైద్యం** తల్లి బిడ్డల సంరక్షణే ధ్యేయంగా వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ పెంచలయ్య ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి బిడ్డలకు సకాలంలో అన్ని పరీక్షలు చేస్తూ గర్భిణికి ఏమి అవసరమో వారికి ప్రభుత్వం అందిస్తున్న వాటిని సకాలంలో ఆమెకి అందించేలా చూస్తే మాత శిశుమరణాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన వివరించారు. గర్భదారణ సమయంలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన పోషకాహారం తీసుకోవాలని, ప్రసవ ప్రణాళిక ప్రకారం సంస్థాగత కాన్పులను ప్రోత్సాహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డిపిఎంఓ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సునీల్, డిపిఓ రమేష్, శ్రీనివాసరావు డిఈఎంఓలు పాల్గొన్నారు.

## శేషవాహనంపై శ్రీచెన్నకేశవుడు



**వింజమూరు,ఏప్రిల్3ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీసీతారంతోటలో వెలసియున్న పురాతన చరిత్ర కలిగిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన ఉభయకర్తలుగా సోమిశెట్టి వెంకటశేషారావ్-అరుణలు వ్యవహరించారు. దేవస్థానంలో ఇత్యాధిక పూజలు అనంతరం శేషవాహనంపై ఆశీనులైన దేవదేవేరులు పురవీధుల్లో దేదీప్యమానమైన విద్యుత కాంతుల నడుమ భక్తులకు దర్శనమిచ్చారు .స్వామివారి ఊరేగింపు సందర్భంగా చలువ పందిళ్ళలో ప్రజలు వేంచేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారు సీతారంతోట, యర్రబల్లిపాళెం, కొత్తూరు, నడిమూరు , వెలమవీధి, వైశ్యాబజారుమీదుగా ఊరేగారు. అనంతరం తెల్లవారుజామున ఆలయాన్ని చేరుకున్నారు. ధర్మకర్తలు గణపం వెంకటరమణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, ఆలయ ఇఓ మల్లిఖార్జునరెడ్డిలు ఉత్సవాలను పర్యవేక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కలిగిరి సిఐ నేతృత్వంలో స్థానిక ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ తన సిబ్బందితో బందోబస్తును పర్యవేక్షించారు.

## కావలి ట్రాన్స్‌కో కార్యాలయంపై విజిలెన్స్ బృందాలు ఆకస్మిక దాడులు



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కావలి డివిజనల్ ట్రాన్స్‌కో కార్యాలయంపై విజిలెన్స్ అధికారుల బృందాలు ఆకస్మిక దాడులు సోమవారం నిర్వహించారు. దాదాపు 8 వాహనాలలో విజిలెన్స్ అధికారులు తరలివచ్చి డిఇ కార్యాలయంలో వర్క్‌ఆర్డర్లకు సంబంధించిన ఫైళ్లను నకసిక పర్యంతం తనిఖీ చేశారు.కావలి రూరల్ మండలం, తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌కో ఎఇలు వర్క్‌ఆర్డర్ల పనులపై భారీగా అవినీతికి పాల్పడి ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండికొట్టారన్న ఫిర్యాదులపై విజిలెన్స్ అధికారుల బృందం దాడులు నిర్వహించింది. కావలి రూరల్ మండలంలోని వర్క్‌ఆర్డర్లకు సంబంధించిన కొన్ని పనులను కూడా ఈ బృందం పరిశీలించింది.

ఆనాడు పనిచేసి బదిలీ అయిన అధికారులను విచారస్తున్నారు. అయితే ఈ అధికారులను రక్షించేందుకు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. దాడులు పూర్తయ్యే దాకా వివరాలు వెల్లడించమని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో తిరుపతి ఆపరేషన్ మెయింటెనెన్స్ సిజియం గురవయ్య, అసిస్‌మెంట్ ఎస్ఇ ఆదిశేషయ్య, నెల్లూరు రీజినల్ ఎస్ఇ వెంకట సుబ్బయ్య, డిపి డిఇలు జగదీష్, సుధాకర్, ఎడిఇలు వెంకట్రామిరెడ్డి, కోటేశ్వరరావులు పాల్గొని తనిఖీ తంతు నిర్వహిస్తున్నారు. కావలి డిఇ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎడిఇ భానునాయక్‌లు వివరాలు, వర్క్‌ఆర్డర్ల ఫైళ్లు అడిగి తీసుకున్నారు.

## కళుగోళ శాంభవి మాతను దర్శించుకున్న పోలీస్ కమ్యూనికేషన్ డిఐజి లక్ష్మి



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారిని రాష్ట్ర పోలీస్ కమ్యూనికేషన్ డిఐజి లక్ష్మి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, నిర్వాహకులు వెంకారెడ్డి, పూజారి శ్రీకాంత్‌లు మేళతాళాలతో పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్ర పోలీస్ కమ్యూనికేషన్ డిఐజి లక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన మహిమాన్వితమైన కళుగోళ శాంభవి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. ఆమెను దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గాయకుడు రామచంద్రయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్నుడి సేవలో పోలీస్ ఉన్నతాధికారిణి**

బిట్రగుంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని సోమవారం గుంటూరు డిఐజి కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉన్నతాధికారిణి ఎన్.ఎస్.కె.లక్ష్మి దర్శించుకొని శ్రీవారి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థాన విశిష్టతను ఆమెకు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆమె వెంట బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## శేషవాహనంపై నరసింహుడు



**కలువాయి ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కలువాయిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శేషవాహనంపై లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు దర్శన మిచ్చాడు.సోమవారం నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా వేకోజామున సుప్రభాతసేవ,వేదదివ్య ప్రబంధ పారాయణం, ఆరాధన,తీర్ద ప్రసాద గోష్టి, ధ్వజారోహణం, మహాకుంభస్థాపన,లఘు పూర్ణాహుతి నిర్వహించగా చిన్న శేషవాహనంపై స్వామిని విశేషంగా అలకంరించారు. సాయింత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, చతాస్థానార్చనలు,మూల మ ంత్ర హవనములు,లఘుపూర్ణాహుతి నివేదన నిర్వహించగా పేద శేషవాహనంపై స్వామిని విశేషంగా అలంకరించి ఆలయ ప్రాంగణములో రథోత్సవం నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆద్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా తిరుమల తిరుపతి దేవస్థాన ఆగమ పండితులు బి.వి రామానుజాచార్యులు ఆలయ ప్రధానార్చకులుసోమశేఖర్‌స్వామి హరిస్వామి, బృందం కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జైభీంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌పక్వాడ పక్షోత్సవాలు




**వింజమూరు, ఏప్రిల్3ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జైభీంనగర్ కాలనీలో సోమవారం పోషణ్‌పక్వాడా పక్షోత్స వాలను ఘనంగా నిర్వహించారు . స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి సిడిపిఒ పద్మజాకుమారి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వం సూచించిన అభ్యున్నతి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న అనేక రకాల పోషకాలను అందించాలన్నారు .బాలింతల ఆరోగ్య పరిరక్షణా దిశగా వారిలో శక్తిని పెంపొందించేందుకు అవసరమైన ఆహారపదార్థాలను అందించడం, ఐరన్ మాత్రలను అందించాలన్నారు. కేంద్రాల్లోని పిల్లలు శారీరక, మేధాశక్తి వృద్ధి చెందే దిశగా ఎత్తు, బరువులను చూసి తదనుగుణంగా వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. మార్చినుండి ప్రారంభమైన పక్షోత్స వాలు నేటితో ముగిశాయన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సుజాత, సుజాతనగర్, బిసికాలనీ 1,2 కేంద్రాల కార్యకర్తలు , తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు .

## 10వ తరగతి పరిక్షలు ప్రారంభం

**వింజమూరు, ఏప్రిల్3ప్రభాతవార్త:** మండలంలో సోమవారం 10వ తరగతి పబ్లిక్ పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభవయ్యాయి. స్థానిక బాలుర ఉన్నతపాఠశాల, రవి ఉన్నతపాఠశాల, శ్రీచైతన్య ఉన్నతపాఠశాల , నారాయణ ఉన్నత పాఠశాలలు కేంద్రాలుగా పరిక్షలు ప్రారంభమయ్యాయి. నారాయణ కేంద్రంలో 134మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరయ్యారు. రవి ఉన్నతపాఠశాలలో 135మంది పరిక్షలు వ్రాయాల్సి ఉండగా 131మంది హాజరయ్యారు. శ్రీచైతన్య ఉన్నతపాఠశాలలో 136మంది హాజరు కావాల్సి ఉండగా 135మంది హాజరయ్యారు. బాలుర ఉన్నతపాఠశాలలో 133మంది హాజరు కావాల్సి ఉండగా 131మంది హాజరయ్యారని ఆయా పరిక్షా కేంద్రాల చీఫ్ ఆఫీసర్లు అంకినపల్లి లక్ష్మీరెడ్డి, జయభారతి, వీరరాఘవులు, సి.హెచ్.మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఊటుకూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌పక్వాడ్



**వింజమూరు,ఏప్రిల్3ప్రభాతవార్త:**వింజమూరు మండలం ఊటుకూరులో ని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్‌పక్వాడాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సర్పంచ్ వెంగమ్మ, సిడిపిఒ పద్మజాకుమారిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే తల్లులకు, చిన్నారులకు గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ గర్భవతులకు ఆరోగ్య సలహాలు, సూచలను అందించాలన్నారు. ముఖ్యంగా బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకపదార్థాలను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ లు శ్రీదేవి, సుజాత, ఎంఎల్‌హెచ్‌పి శివారాణి, ఆశవాలంటీర్లు సుజాత, కార్యకర్తలు రాధమ్మ, చెన్నమ్మ, విజయలక్ష్మి, సుబ్బరత్నమ్మ,సుజాత , ఆశవాలంటీర్ లక్ష్మమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కావలి ఎంఇవో పరిధిలో 14 పరీక్షా కేంద్రాల్లో 1257 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుండగా 48 మంది గైర్హాజరు కావడంతో 1209 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎంఇవో కె.శ్రీధర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలపై స్పెషల్ స్క్వాడ్ ఆర్‌జెడి వి.ఎస్.సుబ్బారావు ఆకస్మిక దాడులు నిర్వహించారు. డిప్యూటీ డిఇవో ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి తోపులాటలు లేకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## దేశంలో జరిగిన విపత్తుల సమయంలో ఎబివిపి సేవలు మరువలేనివి



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** దేశంలో సంభవించిన అనేక విపత్తుల సమయాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) చేసిన సేవలు మరువలేనివని ఎబివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరదేసి గంగాధర్ తెలిపారు. కావలి ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో ఎబివిపి కావలి నగర సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 75 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఎబివిపి అటు విపత్తుల సమయంలో ఇటు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించి ప్రత్యేకతను చాటిచెప్పిందన్నారు. లాఠీలకు, తూటాలకు భయపడకుండా ఎదురొడ్డి నిల్చిన ఏకైక విద్యార్థి సంఘం ఎబివిపి అని గుర్తు చేశారు. పూర్వ కార్యకర్తలు చేసిన కార్యక్రమాల్ని స్ఫూర్తిగా తీసుకొని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో నేడు ఎంపికైన నూతన కార్యవర్గం పాటుపడాలన్నారు. దేశం కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సిద్ధాంతాలతో ఎబివిపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎబివిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.

నూతన కార్యవర్గం.ఎబివిపి కావలి నగర నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎబివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరదేసి గంగాధర్ ప్రకటించారు. నూతన నగర అధ్యక్షులుగా సాదనాల దామోదర్‌నాయుడు, కార్యదర్శిగా శ్రీనాథ్, సహాయ కార్యదర్శిగా నవీన్, హరీష్‌లు ఎంపికయ్యారు. వారితో పాటు 20 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ప్రకటించారు.

## 10పరిక్షలకు ముగ్గురు గైర్హాజరు

**చేజర్ల,ఏప్రిల్3ప్రభాతవార్త:** మండలంలో సోమవారం నుండి ప్రారంభమైన 10వ తరగతి పరిక్షలకు ముగ్గురు గైర్హాజరయ్యారని నెల్లూరు డిప్యూటీ డిఇఒ కె.బిక్షాలు తెలిపారు. చేజర్ల, కలువాయి మండలాలకు సంబంధించి 10 పాఠశాలల విద్యార్థులు ఈ రెండు పరిక్షా కేంద్రాల్లో పరిక్ష వ్రాశారన్నారు. మొత్తం 404 మంది విద్యార్థులు ఈ పరిక్షా కేంద్రాల్లో పరిక్షలు వ్రాయాల్సి ఉంది. చేజర్ల పరిషత్ ఉన్నతపాఠశాలలో 188మందికి , సివిఆర్అండ్ ఎస్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216మంది పరిక్ష వ్రాయాల్సి ఉంది. వీరిలో 391మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 13మంది ప్రవేటు విద్యార్థులని తెలిలపారు. సోమవారం నుండి ప్రారంభమైన పరిక్షలకు చేజర్ల ఉన్నతపాఠశాలలో 182మంది విద్యార్థులకు గాను 181మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. సివిఆర్ అండ్ ఎస్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 212మందిపరిక్ష వ్రాయాల్సి ఉండగా 210మంంది పరిక్ష వ్రాసి ఇద్దరు గైర్హాజరయ్యారు. ఉన్నతపాఠశాలకు చీఫ్ సూపర్నెంట్‌గా పి.హైమావతి, సివిఆర్ అండ్ ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల చీఫ్ సూపర్నెంట్‌గా బాలకృష్ణారావ్‌లు వ్యవహరించారన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

**నెల్లూరు సిటీ,ఏప్రిల్3,ప్రభాతవార్త:** స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున తెలిపారు. మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కు మార్ యాదవ్ ఆదేశాలతో 13వ డివిజన్ బాలాజీ నగర్‌లోని వేపదరువుతదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.స్థానికులతో మాట్లాడి సమస్య లను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.డివిజన్ పరిధిలో ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని స్థానికులకు సూచించారు .డ్రైయినేజీ,మంచినీటి,రోడ్ల మరమ్మత్తులు విద్యుత్తు వంటి మౌళిక సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమ పథకాల అమలులో ఏర్పడిన సమస్యలను సైతం తన దృష్టికి తీసుకురావాలన్నారు.



## కొడవలూరు మండలంలో పకడ్బందీగా పదో తరగతి పరిక్షలు

**కొడవలూరు ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పకడ్బందీగా పదోవతరగతి పరిక్షలు ప్రశాంతంగా విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిచామని మండల విద్యాధికారి జి. వసంతకుమారి తెలిపారు. కొడవలూరు మండలంలో 2022-2023 సంవత్సరంనకు నేడు నిర్వహించిన పదోతరగతి పరీక్షలకు, మండలంలో 5పరిక్ష సెంటర్లు ఏర్పాటు చేయగా, ఇందులో కొడవలూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌లో 125 మందికి విద్యార్థిని, విద్యార్థులకుగాను 121 హాజరు కాగా, నార్త్‌రాజుపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌లో 170 మందికిగాను 169 హాజరు కాగా, యల్లాయపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌లో 106 మందికిగాను 104 హాజరు కాగా, గండవరం జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌లో 80 మందికిగాను 80 హాజరు కాగా, వోవెల్ ఇండియా హెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌లో 100 మందికిగాను 98 హాజరైనారు అని తెలిపారు. మొత్తంగా మండలంలో 581 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను 572 మంది హాజరైనారు పేర్కొన్నారు. ఇందులో వోవెల్ ఇండియా హెచ్ఎస్ పాఠశాల పరీక్ష సెంటర్‌ను ఫైయింగ్ స్కాడ్ సందర్శించారు అని మండల విద్యాధికారి తెలియజేశారు

## ఉదయగిరిలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



**ఉదయగిరి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**ఉదయగిరి మండలంలోని నాలుగు సెంటర్లలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలైయ్యాయి.ఈ సందర్బంగా ఎంఇఒ మస్తాన్‌వలి మాట్లాడుతు 4 సెంటర్లకు గాను 5 వందల 63 మంది విద్యార్దిని, విద్యార్దులుహాజరైయ్యారని తెలిపారు. గండిపాలెంలోని రెండు సెంటర్లు ఉదయగిరి ప్రభుత్వ కాలేజిలో రెండు సెంటర్లలలో విద్యార్దులు పదో తరగతి పరీక్షలు వ్రాశారు.ఈ సందర్బంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉదయగిరి సి.ఐ వి .గిరిబాబు,ఎస్ఐ ఎన్ ప్రభాకర్‌తో కలిసి 144 సెక్షన్ అమలు చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా కృషి చేయాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా కృషి చేయాలని కావలి మండల పరిషత్ అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ తెలిపారు. కావలి మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం కావలి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరిగింది. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో వేసవి కాలంలో తాగునీటిపై, అన్ని శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు వారి శాఖలలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు. మండలంలో పలు సమస్యలపై సర్పంచ్‌లు తెలియజేయగా సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ నుండి సంబంధిత అధికారి సమావేశానికి రాకపోవడంతో కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరినాయుడు గత నాలుగైదు సమావేశాలకు విద్యుత్ శాఖ నుండి ఎవరు కూడా హాజరుకావడం లేదని ముఖ్యంగా గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా వున్నాయని తెలియజేయగా ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు కలుగజేసుకొని ఈ సారి సమావేశానికి హాజరయ్యేటట్లు చూస్తానని తెలిపారు. అనంతరం ఎంపిపి కొండమ్మ మాట్లాడుతూ కావలి మండలంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏదైనా సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, మండల ప్రత్యేకాధికారి కె.రమేష్‌నాయక్, వైస్ ఎంపిపి రాజయ్య, అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంగంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



**సంగం ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** సంగం మండలంలో రెండు కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. సంగం జడ్‌పి హైస్కూల్, గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.సిఐ రవినాయక్,ఎస్ఐ నాగార్జునరెడ్డి పరీక్షాకేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.మొత్తం రెండు కేంద్రా లలో 420 మంది పరీక్షలు వ్రాయాల్సి ఉండగా ముగ్గురు ఆప్‌సెంట్ అయినట్లు అధికారులు తెలిపారు.

## కొండాపురంలో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**కొండాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** కొండాపురంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభ మయ్యాయి. మండలంలోని 11 జెడ్పీ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మండల కేంద్రమైన కొండాపురం జెడ్పీ పాఠశాలలో, ఆదర్శ పాఠశాలలోని 17 రూములలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జెడ్పీ పాఠశాలలో 155 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుండగా 153 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో 174 మంది విద్యార్థులకు గాను 173 మంది విద్యార్థులు హాజరైనట్లు విద్యాశాఖాధికారి తెలిపారు. తొలి రోజు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.




## సంగంలో సర్వసభ్య సమావేశం



**సంగం ఏప్రిల్ 3 ప్రభాతవార్త** :సంగం మండలం సర్వసభ్య సమావేశం ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గోపి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సమావేశంలోజడ్‌పిటిసి రావుల లక్ష్మి సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలుశాఖల వారిగా వివరించారు. పలువురు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యలు గురించి వివరించారు. ఎంపిపి,అధికారులు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలోతహసిల్దారు లక్ష్మి ప్రసన్న, ఎస్ఐ నాగార్జునరెడ్డి,వైసిపినాయకులు రఘునాద్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫోషకాహారంలో చిరుధ్యానల ద్వారా బిడ్డలలో మానసిక ఎదుగుదల

**పంగిలి(రాపూరు),ఏప్రిల్03ప్రభాతవార్త:** ఫోషకాహారంలో చిరుధాన్యలు తీసుకోవడం ద్వారా బిడ్డల మానసిక ఎదుగుదల బావుంటుందని రాపూరు సెక్టార్ సూపర్‌వైజర్ ధనమ్మ తెలిపారు. పోషణ ఫక్వాఢా కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన సోమవారం రాపూరు సెక్టార్ 2 పరిధిలోనిదిగువ పంగిలి అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె ఫోషణ్ ఫక్వాడాపై గర్భవతులకు,బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహనకల్పించారు. ఈ సందర్బంగా ఆమె ఏ ఆహార పధార్ధాలు తీసుకోవడం ద్వారా బలవర్ధకమైన పోషక విలువలు వస్తాయె అన్న విషయాలపైఆమె తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ కేంద్రంలో పంపిణీ చేసే బాలామృతం తీసుకోవడం ద్వారామంచి పోషక విలువలు పోందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, అరుణ, ధనలక్ష్మీ, అంకమ్మ, అశా వర్కర్‌లు మౌనిక, గర్భవతులు,బాలింతలు పాల్గోన్నారు.

## రాపూరులో ప్రశాంతంతగా ప్రారంభమైన పదవతరగతి పరిక్షలు

**రాపూరు,ఏప్రిల్03ప్రభాతవార్త:**పదవ తరగతి పరిక్షలు సోమవారం రాపూరు మండలంలో ప్రశాంతంగా ప్రారంబమైనాయి. రాపూరులోని ప్రభుత్వ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలతో పాటు, కండలేరు గురుకుల పాఠశాలలో ఈ పరిక్షలు ప్రారంభమైనాయి. పరిక్షల సందర్బంగావిద్యార్థులు ఎటువంటి టెన్స్‌న్‌కు గురికాకుండా ప్రశాంతంగా ఇచ్చిన సమయంలో పరిక్షలను శ్రద్ధగా వ్రాయాలని రాపూరుమండల విద్యాశాఖాధికారి జి. శ్రీనివాసులు కోరారు. పరిక్షల సందర్బంగా పరిక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించినట్లు రాపూరు సర్కిల్ సిఐ కోటేశ్వర రావు తెలిపారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి ధన్యవాధాలు తెలిపిన యంఎల్‌సీ మేరిగ

**రాపూరు,ఏప్రిల్03ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల యంఎల్‌సీగా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి యంఎల్‌సి మేరిగ మురళీధర్ ధన్యవదాలు తెలియచేశారు. సోమవారం తాడేపల్లిలోని సియం క్యాంపు కార్యలయంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు యంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి,సూళ్ళూరుపేట,గూడూరు,ఆత్మకూరు,కావలి ఎమ్మెల్యేలు కలివిటే సంజీవయ్య, వెలగపల్లి వరప్రసాద్,మేకపాటి విక్రమ్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమర్ రెడ్డిలతో కలసి ముఖ్యమంత్రిని కలుసుకున్న మేరిగ మురళీధర్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవధాములు తెలిపారు.

## పెంచలకోనలో అంకురార్పణతో ప్రారంభమైన వసంతోత్సవాలు



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్03ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి వసంతోత్స వాలు సోమవారం అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంబమైనాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం అనుజ్ఞ, విశ్వక్షనారాధన ,పుణ్యాహా వచనం ,రక్షాభంధనం ,మృత్స ంగ్రహణం, అంకు రార్పణ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు మంత్రోచ్ఛరణల మద్యశాస్త్రోక్తంగా నిర్వహించారు. వేసవి కాలంలో స్వామి వారి వేసవి తాపం తగ్గించేందుకు ఈ వసంతోత్స వాలు ప్రతి ఏడాది నిర్వహించడం అనవాయితీ. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కలువాయికి చెందిన చల్లా రఘురామి రెడ్డి,ఇందిరా, ఎస్.పెంచలప్రసాద్, లక్ష్మీప్రసన్న, చల్లా నవీన్,సౌమ్య గార్లు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి,అమ్మవార్లనుదర్శించుకోని పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరుజనర్ధాన్ రెడ్డి తదితరలు పర్యవేక్షించారు.నేటి నుండి మూడు రోజుల పాటు కోనలో అర్జిత సేవలు రద్దుపెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి వసంతోత్స వాలు నిర్వహిస్తున్న దృశ్యా ఈ నెల 4వ తేది మంగళవారం నుండి 7వ తేది శుక్రవారం వరకు దేవస్థానంలో స్వామి వారికి నిర్వహించే ఆర్జిత సేవలు అన్ని రద్దు పరుస్తున్నట్లుఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి అన్న ప్రసాదానికి రూ.1లక్ష విరాళం

**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్03ప్రబాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి నిత్య అన్నదానానికి సోమవారంనెల్లూరుకు చెందిన స్వామి వారి భక్తులు రూ.1 లక్ష రూపాయిల విరాళాన్ని ఆందజేశారు. నెల్లూరులోని రామలింగాపురంలోనిస్వామి భక్తులు గడ్డం పెంచల నిహార్ ఈ మొత్తాన్ని స్వామి వారి అన్న ప్రసాదానికి వినియోగించాలని కోరారు. స్వామి వారిఅన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు ఆలయ సిబ్బంది స్వామి వారి చిత్రపఠాన్ని,స్వామి వరి తీర్ధ ప్రసాదాలనే ఆందజేశారు.ఆలయ ప్రధానార్చకుడు పెంచలయ్య స్వామి ద్వారా ఈ మొత్తాన్ని వారు స్వామి వారి అన్నదానానికి విరాళం అందించారు.

## 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తాం



**ముత్తుకూరు,ఏప్రిల్3,ప్రభాతవార్త:** 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి అధినేత మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం చేస్తామని దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముత్తుకూరు మండల టిడిపి యూత్ ఉపాధ్యక్షుడు రాగాల శివకృష్ణ అన్నారు.సోమవారం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి పాంప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి స్వర్ణాఆంధ్రప్రదేశ్ చేస్తారని ఆయన అన్నారు.చదువుకున్న గ్రాడ్యుయేషన్ వైసీపీకి గట్టి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం మాజీమంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని అభివృద్ధిని మరిచి హావాకులు చవాకులు వైసిపి నాయకులు మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు.ప్రతి ఒక్క కార్యకర్తలు టిడిపికి అండగా ఉండాలని ఎన్నికల్లో ఒక సైనికులాగా పనిచేస్తారని ఆయన అన్నారు.చంద్రబాబునాయుడు ఎక్కడ బహిరంగ సభ పెట్టినా స్వచ్ఛందంగా అభిమానులు,కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవుతున్నారన్నారు.7వ తేదీన చంద్రబాబునాయుడు పర్యటన కూడా విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.నిత్యవసర సరుకులు కూడా ఆకాశం అంటుతున్నాయని సామాన్లు కూడా కొనే పరిస్థితులు లేదని తెలిపారు.టిడిపికి మంచిరోజులు వచ్చాయని,కష్టంలో పార్టీకి అండగాఉన్న ప్రతి ఒక్కరినీ అధికారంలోకి రాగానే భుజస్కందాలపై మోయడం జరగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కర్ణం నాగరాజు,ఇంజేపల్లి ఆదిశేషయ్య,రాగాల జనార్ధన్,గాడిమేని సుబ్రహ్మణ్యం,నెల్లూరు చెంచుబాబు,కర్ణంరాజేష్,వావిలి వెంకటరమణయ్య,వంశీ,వాకాటి చెంగయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెంగాలీ హిందువులు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించండి

**నెల్లూరు అర్బన్,ఏప్రిల్3,ప్రభాతవార్త:** నెల్లూరు సిటీలో ఉపాధి కొరకు వచ్చిన బెంగాలీ హిందువులపై దాడులు జరుగుతున్నాయి వారికి రక్షణ కల్పించాలని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు.జీవనోపాధి కొరకుఅన్ని ఇతర రాష్ట్రాలలోని వివిధ వర్గాలకు చెందిన వారు నెల్లూరుసిటీలో వలస వచ్చి జీవనం సాగిస్తున్నారు.అందులో బెంగాలీ హిందువులుగా ఉన్నవారు బెంగాలీ ఆహారపదార్థాల వ్యాపారాలు చేసుకుంటున్నారు.వారినినెల్లూరు విడిచి వెళ్లాలని వారిపై ఒక వర్గానికి చెందిన వారు దౌర్జన్యం చేస్తున్నారు.శ్రీరామనవమి నాడు బెంగాలీ హిందువులపై దాడి జరగగా బాధితులు సంతపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 19నుండి 22వరకు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించింది.రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఓ వర్గం వారు దౌర్జన్యాలు చేస్తున్నారు.వాటిని నిరోదించి బెంగాలీ హిందువులు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాలని రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రత్నం నాయుడు,సాయిశ్రీనివాసులు,కంచర్ల నారాయణయాదవ్,ఓబిలి సుధాకర్, ఎం.కృష్ణ, మువ్వల రాంబాబు,పోట్టిశివ,కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు... ప్రభుత్వ భూమిని కాపాడండి

**సీతారామపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని గుండుపల్లి రెవిన్యూ పరిధిలో బోడసిద్ధాయపల్లి గ్రామంలో సుమారు 20 ఏకరాలు ప్రభుత ్వభూమి ఆక్రమణకు గురౌతుంది. ఈభూమిపై కన్నేసిన కొంతమందిభూ బకాసురులు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని చదును చేయిం చుకోని చుట్టుకంచి వేయించుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయితే ఆక్రమణలు మొత్తం ఒకే చోట కాకుండా నాలుగు,ఐదు ప్రదేశాలలో ఆక్రమణలు జరుగుతున్నాయి.కొంత భూమిని ఎస్టిలకు కేటా యించేలా ఆక్రమదారులునిర్ణయించి ప్రభుత్వ భూమిని కాజేసే పనిలో వున్నారు.అయితే గ్రామంలో వ్యతి రేఖిస్తున్న ప్రజలకు ఎస్టి లనుసాకుగా చూపిస్తు సద్ది చెబుతున్న పరిస్థితి నెలకొంది.ఈవిషయంపై కొందరు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినవారు పట్టించుకోకుండా వుండంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని భూ బకాసుల పరం కాకుండా కాపాల్సి న అవసరం ఎంతైనా ఉంది.ఈవిషయంలో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై రైతులు అవగాహన పెంచాలి



**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులతో రైతుల్లో మరింత అవగాహన పెంచేలా మండల వ్యవసాయాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్‌లో పొలంబడి కార్యాక్రమాన్ని మరింత స మర్థవంతం నిర్వహించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిదంగా మిగిలి ఉన్న ఈకేవైసీని ఏప్రిల్ 10వ తేది లోగా నూరుశాతం పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారుల వారీగా పనితీ రుపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, శ్రీలక్ష్మి, కృష్ణయ్య, సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** : మండలంలోని అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి న అవసరం ఉందని ఈవోపీఆర్డీ కల్పన అన్నారు. కోవూరులోని ఈవోపీఆర్డీ కార్యాలయంలో సోమవారం ఆమె పలు పడుగుపాడు, ఇనమడుగు పంచాయతీ కార్యదర్శులతో పలు విషయాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీలకు సంబందించి 72 శాతం పన్నులు వసూలు కావడం జరిగిందన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధిని గమనించి సకాలంలో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి సహకరించాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల్లో ఉన్న పంచాయతీలు వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు కూడా చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్త పొడి చెత్త రూపంలో వాటిని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, ప్రసాద్‌రావులు ఉన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని నాలుగు కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 216 మంది ఈ పరీక్షలు రాయాల్సి ఉండగా 214 మాత్రమే హాజరయ్యి ఇరువురు గైర్హాజరు అయ్యారు. అదేవిధంగా వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 171 మందికి గానూ ఒకరు , ఇనమడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో 138 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 6 మంది , అదేవిదంగా సెయింట్ పాల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 210 మందికి 209 హాజరయ్యారు. మొత్తం ఈ పరీక్షలకు 10 మంది గైర్హాజరు కావడం గమనార్హం.

## ఆకట్టుకునే విధంగా రంగులు ఉండాలి



**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో దాతల సహకారంతో ఆలయానికి రంగులు వేసే కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించారు. ఈ పనులను కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ రంగుల పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు ఆకర్షణీయంగా ఉండేలా పెయింటర్లు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రాజమండ్రికి చెందిన పెయింటర్ రా ముతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఆలయ చైర్మన్ బి. సురేష్, తదితరులు ఉన్నారు.

## మృతుడి వివరాలు లభ్యం



**బిట్రగుంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల చెరువు వద్ద ఆదివారం సాయంత్రం మృతి చెందిన మృతుని వివరాలు లభ్యమైనట్లు బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. మృతుడి పేరు అరవ రామారావు బేతనీయపేట గిరిజన కాలనీకి చెందిన వాడని, సుమారు 60 సంవత్సరాలు వుంటాయని తెలిపారు.గత కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ అనారోగ్యానికి గురై మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

## విద్యార్థుల సేద తీర్చిన రెయిన్‌బో స్కూల్




**బుచ్చి ఏప్రిల్ 3 ప్రభాతవార్త** పదో తరగతి పరీక్షలు వ్రాసి బయటకు వచ్చిన విద్యార్థులకు స్కూల్ గేటు బయట మజ్జిగ ప్యాకెట్లు పంపీణీ చేసి బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో స్కూల్ యాజమాన్యం సేద తీర్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు మాట్లాడుతు ఒక పక్క ఎండలు మండుతున్నాయని, విద్యార్థులు సుమారు 3 గంటలు పాటు పరీక్ష వ్రాసి మంచి ఎండ సమయంలో బయటకు వస్తారనిఅందు వల్ల వారికి మజ్జిగ ప్యాకిట్లు ఇచ్చి సేద తీర్చినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## భద్రతా ఏర్పాట్ల మధ్య మొదలైన పదవ తరగతి పరీక్షలు

**బిట్రగుంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల,కప్పరాళ్ళతిప్ప అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభమైనాయి. తొలి రోజు పరీక్షా కేంద్రానికి విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే చేరుకొని నోటీసు బోర్డులలో వారు గదులను సరిచూసుకున్నారు.

## అల్లిమడుగులో పోషణ పక్వాడా




**బిట్రగుంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బోగోలు మండలం అల్లిమడుగు దళితవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా వెల్ బేబి షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషక విలువలు కల్గిన పిల్లలను ఎంపిక చేసి ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంజీవరాయుడు, మరియమ్మ, మహిళా సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగ ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**జలదంకి,ఏప్రేల్3,ప్రభాతవార్త**జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం పదవతరగతి పరీక్షలు ప్రశాంతవాతావరణంలో ప్రారంభమైనాయి.ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన ఈపరీక్షలు మధ్యాహ్నం 12.45కు ముగిశాయి.ఎ,బి కేంద్రాలలో నిర్వహించగ,ఎ సెంటర్‌లో 172మంది పరీక్షలు వ్రాయవలసి వుండగ 4గురు గైర్‌హాజరయ్యారని నిర్వహణాధికారి మాధవరావు తెలియజేశాడు. 168 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాశారు.వీరికోసం 7గదులు కేటాయించినట్లు ఆయన చెప్పారు.డిపార్ట్‌మెంట్ అధికారిగ సంపత్‌కృష్ణ వ్యవహరించినట్లు ఆయన వివరించారు.అలాగే బి కేంద్రంలో మొత్తం 182మంది పరీక్షలు వ్రాయవలసి వుండగ 8మంది గైర్‌హాజరయినట్లు పరీక్షల నిర్వహణాధికారి జయభారతి తెలియ జేశారు.174మంది పరీక్షలు వ్రాసినట్లు వీరికోసం 7గదులు కేటాయించినట్లు ఆమె తెలిపారు.డిపార్టుమెంట్ అధికారిగ సి.హెచ్ పురుషోత్తం వ్యవహరించినట్లు వివరించారు.పరీక్షలకై పకడ్బందీ ఏర్పాట్లు చేశామని వారు తెలియజేశారు.144సెక్షన్ అమలుతోపాటు గట్టి బందోబస్తు ఏర్పాటుతో ఎస్.ఐ వీరేంద్రబాబు పర్యవేక్షించారు.కాగా పరీక్షల మొదటిరోజు కావడంతో విద్యార్థుల తల్లి,దండ్రులతో స్కూల్ ప్రాంగణం కళకళలాడింది.బోర్డుమీద తమ రోల్‌నంబర్‌లు చూడడం వంటివాటితో పిల్లలు కాస్త టెన్షన్ పడినట్లు అనిపించడంతో పెద్దలు వారి భుజం తట్టడం కనిపించింది.

## ప్రశాంతంగా పదో తరగతి పరిక్షలు ప్రారంభం

**సైదాపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త** సైదాపురం మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంఇఒ దయాకర్ మాట్లాడుతు మండలంలో పదో తరగతి పరీక్షలకు సంబంధించిరెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాటిలో సైదాపురంలో 171 మందికలిచేడులో 61 మంది విద్యార్దులకు గాను 232 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు వ్రాశారని ఆయన తెలిపారు.

## ఎంపిడివో నిర్లక్ష్య దోరణితో కూలీలకు పనులు కల్పించలేకపోతున్నాం



**కొండాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కొండాపురం ఎంపిడివో యం.బ్రహ్మయ్య నిర్లక్ష్య దోరణి వల్ల గ్రామంలోని కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించలేకపోతున్నామని కొండాపురం మండలం గానుగపెంట పంచాయతీ సర్పంచ్ యం.మల్లికా ర్జున తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడారు. మా గ్రా మానికి సంబంధించి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు మూడు సంవత్సరాల నుంచి విధుల్లో లేడ ని దీని వల్ల పేదలకు ఉపాధి పనులు కల్పనలో ఇబ్బందులు వస్తు న్నాయన్నారు. పంచాయతీ తీర్మానించిన వ్యక్తిని నియ మించాలని ఎంపిడివో బ్రహ్మయ్యను కోరామన్నారు.అయితే ఆసమస్య పరిష్కారానికి ఆయన కృషి చేయలే దన్నారు. ఎమ్మెల్యే,రా జకీయ నాయకుల ఆధ్వర్యంలో జరగాలని పంచాయతీ సర్పం చ్‌నైనా ఆ తీర్మానం పనికి రాదని ఎంపిడివో సమాధానం చెబుతున్నాడన్నారు. ఆయన నిర్లక్ష్యం వల్ల గ్రామంలోని కూలీలకు సకా లంలో పనులు కల్పించలేకపోతున్నామని ఆవేదన వ్య క్తం చేశారు. తీర్మానం లేఖను ఎంపిడివో కార్యాల యా నికి పంపి పదిరోజులైనా ఆయన పట్టీపట్టనట్లు వ్యవ హరిస్తున్నాడని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్ట ర్‌కు గ్రామస్తులతో కలిసి విన్నవిస్తామని తెలిపారు.

**దస్తావేజు పోయినవి**

నా క్లయింటు దా॥ కలవకూరి మాధవి భర్త పందిపాటి శశిధర్ రెడ్డి ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటుకు రిజిష్టర్ సెటిల్‌మెంట్ పత్రము ద్వారా సంక్రమించిన ఒరిజినల్ దాఖ్యుమెంటు నెం.102/2021 బుచ్చిరెడ్డిపాళెం బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినవి. ఎవరికైనను ఈ దాఖ్యుమెంటు దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

కలవకూరి మాధవి 9948590656

సం/- ఐ.నరసింహారావు B.A., B.L. అడ్వకేట్ & నోటరీ సెల్ నెం.9848414967

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-1 బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన బోగొట్ల ప్రకారం యావన్మందికి తెలుపునది Sri Mekala Narendra Reddy S/o. Koti Reddy, Mekala Paravathi Reddy Street, NGO Colony, Nellore City, SPSR Nellore District, గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తులను రిజిస్టరు తనఖా చేయించుకొని Sri Mekala Sai Manoj Kumar Reddy S/o Narendra Reddy గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తులపై ఎవరికైనను ఎటువంటి ఇష్టులు, ఛార్జీలు క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాద ములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

**SCHEDULE**

Item No.1: SPSR Nellore Registration District - Bujabuja Nellore Sub- Registration - Nellore Municipal Corporation - Kanuparthipadu Village - the Land in S.No.311/2 an extent of Ac.1.30 cents, S.No.314 an extent of Ac.0.67 cents, S.No.323/1A2 an extent of Ac.1.55 cents, S.No.323/2 an extent of Ac.0.40 cents, S.No.527 an extent of Ac.1.64 cents total extent of Ac.5.56 cents laid out in to House Plots and the Layout approved by Nellore Urban Development Authority (NUDA) vide L.P No.6/2022/1031/ NMC/DPMS and the Layout named as "MEKA GOLD" Layout and in Plot No.6 an extent of 93.92 ankanams or 751.36 sq.yds of vacant site bounded by:- East: Layout Road, South: Plot No.7 belongs to Mekala Narendra Reddy, West: Compound wall of this layout, North: Plot Nos.4 & 5.

Item No.2: SPSR Nellore Registration District - Bujabuja Nellore Sub- Registration - Nellore Municipal Corporation - Kanuparthipadu Village - the Land in S.No.311/2 an extent of Ac.1.30 cents, S.No.314 an extent of Ac.0.67 cents, S.No.323/1A2 an extent of Ac.1.55 cents, S.No.323/2 an extent of Ac.0.40 cents, S.No.527 an extent of Ac.1.64 cents total extent of Ac.5.56 cents laid out in to House Plots and the Layout approved by Nellore Urban Development Authority (NUDA) vide L.P No.6/2022/1031/ NMC/DPMS and the Layout named as "MEKA GOLD" Layout and in Plot No.7 an extent of 89.76 ankanams or 718.08 sq.yds of vacant site bounded by:- East: Layout Road, South: Plot No.8, West: Compound wall of this layout, North: Plot No.6 belongs to Mekala Narendra Reddy. Item Nos.1 & 2 admeasuring total extent of 1469.44 sq.yds of vacant site and with all easementary rights appurtenant thereto.

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

## తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే సహించం




**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** ముస్లిం ఆస్తుల పరిరక్షణ విషయంలో కొంతమంది ముస్లిం నాయకులు అవాకులు చెవాకులు పేలుతూ తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం మంచిపద్ధతి కాదని టిడిపి ముస్లిం నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ హఫీజ్, టిడిపి సీనియర్ నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహ్మద్ యినాయత్ హుస్సేన్, 40వ వార్డు అధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ నాగూర్‌షరీఫ్‌లు పాల్గొని మాట్లాడారు. ముస్లిం వక్ఫ్‌బోర్డు ఆస్తులు టిడిపి నేతలు ఆక్రమించుకున్నారని మాట్లాడటం మంచి పద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. అక్రమాలకు సంబంధించి వివరాలు తమ వద్ద వున్నాయని ఈ ముస్లిం నేతలు చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. తెలుగుదేశం పార్టీ మీద బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముస్లిం సమాజానికి సంబంధించిన ఎలాంటి హక్కులకు భంగం కల్గినా ఈ నాయకులతో మేము కూడా కలిసి పోరాటానికి సిద్ధమేనన్నారు.వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఆక్రమించింది ఎవరో అనే ఆధారాలతో వస్తే పార్టీతో సంబంధం లేకుండా తాము కలిసి వస్తామని ముస్లిం హక్కులను కాపాడుకునేలా పోరాటం చేస్తామన్నారు. ఆక్రమణలకు గురైన స్థలాల వివరాలతో పత్రికా ముఖంగా తెలియజేయాలన్నారు. పార్టీలో ఎవరి అభిప్రాయాలు వారివేనన్నారు. మన ముస్లిం సామాజిక అభివృద్ధే మనందరి ఆశయమని ఇది గుర్తించి ముందుకు సాగాలని తెలిపారు. విమర్శలు చేసిన ముస్లింలు వారికి వున్న పార్టీ అభిమానంతో మరొక పార్టీ మీద ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. అనవసరంగా తెలుగుదేశం పార్టీ మీద నిందలు వేసి బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలని ముస్లిం నాయకులను హెచ్చరించారు.

## పోలేరమ్మ పోతురాజు ఆలయంలో పూజలు చేసిన మాలేపాటి



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కావలి పట్టణ 11వ వార్డు అంబేద్కర్‌నగర్‌లోని పోలేరమ్మ పోతురాజు ఆలయ విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వుండాలని పోలేరమ్మ పోతురాజును వేడుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాలేపాటి వెంట టిడిపి నేతలు గుత్తి కొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఇనగంటి అనిల్‌కుమార్, పోట్లూరి శ్రీనివాసులు, కటకం రాము, కోట రమేష్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, దార్ల శివకుమార్, పూడిపర్తి మురళి, దాసరి మహేంద్ర,బొర్లా వేణు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన పదవతరగతి పబ్లిక్ పరీక్షలు



**కందుకూరు,ఏప్రిల్3,ప్రభాతవార్త** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి మొద లైయ్యాయి.ఉదయం 8గంటల నుండి ఆయా పరీక్షా కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైయ్యారు.ఆసెంటర్ల వద్ద విద్యార్థులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లి దండ్రులతో ఆ ప్రాంతాలు కిక్కిరిసాయి.పోలీస్ బందోబస్తు నిర్వహించారు.పరీక్ష కేంద్రాలను కందుకూరు తహశీల్దార్ సీతారామయ్య పర్యవేక్షించారు.జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలకు వెళ్లి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

# నిరసన కార్యక్రమానికి పలు పార్టీలు సంఘీభావం



**ఉలవపాడు,ఏప్రిల్3,ప్రభాతవార్త** ఉలవపాడు మండలం సుబ్బరా యుడు సత్రానికి వెళ్లే రైల్వే గేటును తొలగించి అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయడాన్నివ్యతిరేకిస్తూ గత మూడురోజులుగా ఆయా గ్రా మస్తులు ఆం దోళన చేస్తు న్నారు.వారికి సంఘీభావంగా పలురాజకీయ పార్టీల నేతలు ఆందోళనకు మద్దతు తెలి పారు. టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రైల్వే గేటు వద్దఆందోళన చేస్తున్న గ్రామస్తుల వద్దకు వెళ్లి మద్దతు ప్రకటించి ఆందోళనలో పాలుపంచుకున్నారు.రైల్వే బ్రిడ్జినిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్తులకు అన్యా యం జరుగుతుందని ఆయన తెలియజేశారు.వెంటనే రైల్వే అధికారులు బ్రిడ్జి నిర్మా ణాన్ని నిలిపివేసి రైల్వే గేటును ఉంచాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.అలాగే జనసేన నాయకులు పెద్ద పూడి విజయ కుమార్,కనపర్తి మనోజ్‌కుమార్,అయినాబత్తిన రాజేష్ తదితరులు గ్రామస్తులకు మద్దతు తెలిపారు.టిడిపి,జనసేన నేతలు ఈ ఆందోళనలో కూర్చున్నారు.

## చికిత్స పొందుతు వ్యక్తి మృతి

**సైదాపురం ఏఫ్రిల్ 3 ప్రభాతవార్త** ఆత్మహత్యాయత్నానికి పాలుపడగా కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించగాచికిత్స పొందుతు షేక్ మహ్మదుల్లా (32) సోమవారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకుమండల పరిధిలోని ఒరుపల్లి గ్రామానికి చెందిన షేక్ మహ్మదుల్లా (32)గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలు ఉండడంతో మనస్తాపాం చెంది ఈనెల 1వతేదిన ఆత్మహత్యాయత్నానికి పాలుప డడం తో కుటుంబసభ్యులు మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలించడం జరిగింది.ఆయితే అతని పరిస్థితి విష మించడంతో మృతి చెందడం జరిగిందని ఎస్ఐ నాగబాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు చెప్పారు.

## గరుడవాహనంపై ఊరేగుతున్న శ్రీరామచంద్రుడు

**వింజమూరు, ఏప్రిల్3ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో శ్రీరామనవమి ఉత్స వాలను పురస్కరించుకొని 4వరోజు ఆదివారం రాత్రి శ్రీరామచంద్రడు గరుడవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు . ఉదయాన్నే స్వామివారికి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం రాయపురెడ్డి రమణారెడ్డి-భారతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని, అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి గరుడవాహనంపై ఉంచి ఊరేగించారు. ఉభయకర్తలుగా ఏలేశం ఉదయ్ భా స్కర్‌రెడ్డి, కొమ్మి కృష్ణారెడ్డి, దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఏలేశం రమణారెడ్డిలు , కామేటి యువత వ్యవహ రించారు. శ్రీరామనవమి ఉత్సవాలకు వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ వైసిపి మండల కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కందుకూరు ఓటరు జాబితాలో అక్రమాలు



**కందుకూరు, ఏప్రిల్3, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని టిడిపి నేతలు ఆరోపించారు. ఈ అక్రమాలను అరికట్టాలని కోరుతూ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సోమవారం అధికారులను కలిసి పలు వివరాలను అందించడం జరిగింది. దొంగ ఓట్లపై పూర్తిస్థాయి విచారణ జరపాలన డిమాండ్ చేశారు. చనిపోయిన, ఇతర దొంగఓట్లు, డబుల్ ఎంట్రీలు తదితర వాటిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంఅందించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధు, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, షేక్. రఫీ, చదలవాడ కొండయ్య, తదితరులు ఉన్నారు.

**సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం......** తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు తన కార్యాలయంలో సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశమైయ్యారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజ ల్లోకి తీసుకువెళ్లాలని ఆయన వారిని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్. మున్నా, చవిడిబోయిన వెంకటకృష్ణా, రవి, మనోజ్, షేక్. రసూల్ బాషా తదితరులు ఉన్నారు.

## మటన్, చికెన్ షాపులపై ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక దాడులు



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని మటన్, చికెన్ షాపులపై కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ యు.శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బందితో సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఐదు షాపులకు సంబంధించి ఒక్కో షాపుకు 2 వేల రూపాయలు జరిమానా విధించారు. ఐదు షాపులకు పది వేల రూపాయలు వసూలు చేశారు. ఈ షాపుల్లో అమ్మకాలు సాగిస్తున్న మటన్, చికెన్ మాంసాన్ని తనిఖీ చేశారు. ఈ షాపుల్లో వున్న ప్లాస్టిక్ కవర్లపై హెచ్చరికలు చేశారు. కుళ్లిపోయిన, పాచిపోయిన నాసిరకం మాం సాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలన్నారు. మున్సిపల్ అధికారుల బృందం చేపట్టిన ఆకస్మిక దాడులకు ఈ షాపుల నిర్వాహకులు అప్రమత్తమయ్యారు.

## ఉద్యోగం కొల్పోయిన కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు న్యాయం చేయ్యాలి

**నెల్లూరు,ఏఫ్రిల్3 ప్రభాతవార్త-విద్య** నాన్ టీచింగ్ ప్రమోషన్స్‌లో భాగంగా ఉద్యోగం కొల్పోయిన కాంట్రాక్టు అధ్యాపకులకు నా య్యయం చేయ్యాలని కోరుతూ ఆ ంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల కా ంట్రాక్ట్ లెచ్చరర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సోమవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతనేని మాట్లాడుతు కాంట్రాక్టు అధ్యాపకులకు తక్షణం న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగం కొల్పొయిన వారికి 12 నెలల వన్ డే బ్రేక్‌తో రెన్యూవల్‌లో భాగంగా ఉద్యోగం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. రెన్యువల్స్ విషయంలో అపోహలకు తావు లేదని, మిగిలిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరిచేందుకు నత వంతు పయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో చలివేంద్రం ఏర్పాటు



**ఉదయగిరి ఏఫ్రిల్ 3 ప్రభాతవార్త** ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఎస్ఐ ఎన్ ప్రభాకర్ చేతుల మీదుగా చల్లటికూలింగ్ నీళ్ల చలివేంద్ర కేంద్రాన్ని ఉదయగిరి సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు వేసవిలో దాహర్తి తీర్చే విధంగాకూలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు 547మంది విద్యార్థులు హాజరు

**తోటపల్లి గూడూరు, ఏప్రిల్3, ప్రభాతవార్త** మండలంలో సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 547మంది విద్యార్థులు హాజరైయ్యారు. మండలంలో పది పరీక్షలు ప్రశాంతంగా జరిగా యి. తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రంగా 182మంది, చిన్న చెరుకూరు జడ్పి హైస్కూల్ కేంద్రంగా 165, చెన్నపల్లి హైస్కూల్ కేంద్రంగా 200గాను ఒకరు పరీక్షకు గైర్హాజరైయ్యారు. మొదటి రోజు నిర్వహించిన తెలుగు ప్రశ్నాపత్రం సులువుగా ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

## సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మురళీధర్

**నెల్లూరు సిటీ, ఏప్రిల్3, ప్రభాతవార్త** తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్య మం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జే శారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్సీ సీటు కేటాయించి గెలిపించిన ముఖ్యమంత్రికి ధన్యవాదా లు తెలి పారు. కా ర్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, గూడూరునియోజకవర్గ శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మురళీధర్‌తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకిరెడ్డి శశిధర్‌రెడ్డి ఉన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి టిడిపి మండల నాయకులకు లేదు

**అనంతసాగరం, ఏప్రిల్3ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత మండల టిడిపి నాయకులకు లేదని వారు గుర్తుంచుకోవాలని రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ డైరెక్టర్ కాలువ నర్సింహులు పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రమైన అనంతసాగరంలో విల కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ట డిపి నాయకులు సోమశిల ప్రాజెక్ట్‌కి అన్నమయ్య ప్రాజెక్టు తేడా లెలుసుకోకుండా మాట్లాడడం విడ్డూ రంగా ఉందన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యం 3టిఎంసిలు అయితే సోమశిల ప్రా జెక్ట్ సామర్థ్యం 78టిఎంసిలు అని అన్నారు. అన్నమయ్య ప్రాజె క్టును, సోమశిల ప్రాజెకు మరో అన్నమయ్య ప్రా జెక్టుగా తయారవుతుందని టిడిపి నాయకులందరూ పోల్చడం సరికాదన్నారు. సోమశిల జలాశయ వరద రక్షణ పనులకు 99కోట్ల రూపాయలు మంజూరు చే సింది వైఎస్ఆర్ ప్రభుత్వమేనన్నారు. ఆఫ్రాన్ పను లకు సంబంధించి 22కోట్ల రూపూఆయల బిల్లులు త్వరలో గుత్తేదారుల అకౌంట్లో నగదు జమకాను న్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం హయాంలో సోమశిల ప్రాజెక్టు అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆ యన విమ ర్శించారు. మండల టిడిపి నాయకులు గురవింద చందాన నీతులు చెప్పడం హాస్యాస్ప ద మన్నారు. చంద్రబాబు ప్రనభుత్వ హయాంలో అ నంతసాగరం మండలం లో అభివృద్ధి ఎక్కడ జరి గిందో చూపాలని , ప్ర స్తుత వైఎస్ఆర్ ప్రభు త్వంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో చూ౦ స్తామని ఆయన సవాల్ విసిరారు. పే దల సం క్షేమంకోసం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికే దక్కు తుందన్నారు.



ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూ సుకువెళుతుందని తేదేపా నాయకులు ఓర్వలేక మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్ర మంలో మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి, వైకాపా నాయకులు పి.ఈశ్వరయ్య , సత్యాల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం



**కలువాయి ఏఫ్రిల్ 3 ప్రభాతవార్త** జైజై రామ.. జానకిరామ,,, లోకాభిరామ,,,, సీతారామ..... కో దండరామ...కళ్యాణ రామ అంటు శ్రీ సీతారా ములను మందిలో నింపుకొని భక్తి పారవశ్యంతో భక్తులు తరిస్తు భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యా ణ మహోత్సవాన్ని కనులారా తిలకించి పరవ శించారు. శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడు కలలో భాగంగాకలువాయిలోని బజారు వీధిలో ఉండే శ్రీరామ మందిర ప్రాం గణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందుసోమవారం ఉభయకర్తల ఆధ్వర ్యంలో కళ్యాణ మహోత్సవాన్ని కనుల పం డుగగా నిర్వహించారు. ఈ సందర్భంగాఉభయకర్తల ఇంటి నుండి మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు కళ్యాణ వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. ఆలయ అర్చకులు అఖిల్‌శర్మ, వేదపండితులు కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరిస్తు కల్యాణ వేడుకను నిర్వ హించారు. ప్రత్యేకించి కలువాయికి చెందిన శ్రీలలితా పారాయణ బృందం మహిళలుస్వామి అమ్మవార్లకు సారెను తీసుకొని వచ్చి అందజేశారు. భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణం తిలకించి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరామనామ సంకీర్తనలో ఆలయ ప్రాంగణం మారు మ్రో గింది. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆత్మకూరు కోటేశ్వరరావు, జమున, కృష్ణం హజరత్‌బాబు, సం ద్యా రాణి, గుండ్లపల్లి చినమస్తాన య్య, వ సంత ,ఆత్మకూరు కృష్ణయ్య, సుగుణ, ఆత ్మకూరు వెంక టేశ్వరబాబు, మం జులా, గుండ్ల పల్లి మస్తాన్‌రావు, మణిచందన, చీమకుర్తి వెంకటేశ్వర్లు. కుటుంబ సభ్యులు వ్యవహారించారు.

## అసంపూర్తి మున్సిపల్ భవన నిర్మాణం వద్ద టిడిపి ఆందోళన



**బుచ్చి ఏఫ్రిల్ 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపి నాయకులు అసంపూర్తి మున్సిపల్ కార్యాలయ నిర్మాణం ముందు ఆందోళన నిర్వహిం చారు.

ఈ సందర్భంగా జిల్లా రైతు విభాగం నాయ కులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు ఎం.వి శేషయ్య మాట్లాడుతు వైసిపి హ యాంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. సు మారు రెండు సంవత్సరాల క్రితం శిలాఫలకంవేసి ఇప్పటికి పూర్తి కాని మున్సిఫల్ కార్యాలయం, అసం పూర్తిగా పార్కు నిర్మాణం, 3 నెలలకొక సారి మున్సి పల్ ఆఫీస్ మార్పు ఏమిటని వారు ప్రశ్నించా రు, బైపాస్‌రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని వారు చె ప్పారు. ప్రజల నెత్తిన ఇష్టాను సారంగా పన్నులు పెంచి ఇబ్బందులకు గురి చేసు న్నారని వారు ఆరో పించారు. చెనూ న్నరురోడ్డులో డ్రైనేజి నిర్మాణం వల్ల ప్రతి ఒక్కరు నష్టపోయారని వారు విమర్శించారు. కట్టుబడిపాలెం నుండి పెద్దఎత్తున వాహనాలు వస్తున్నందువల్ల దుమ్ములేసి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని దానిని ఎందుకు పట్టించుకోవడం లేదంటు మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని ప్రశ్నించారు. వైసిపి పాలనలో బు చ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమీ షనర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు వింజం రామా నాయు డు, జూగుంట పురుషోత్తమ్, దొడ్ల కోదండరామి రెడ్డి, బండ్ల కొండయ్య, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తాళ్ల వైష ్ణవి, తాళ్ల నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్, ఇమ్మడి శెట్టి గోవిందయ్య, నియోజకవర్గ క్రైస్తవసెల్ అధ్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, సోల్లేటి ప్రభాకర్, మైనార్టీ నాయకులు ఖాదర్‌భాషా, తది తరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు మార్కింగ్ పనులు ప్రారంభం

కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : కోవూరులోని మినీ జాతీయ రహదారి స్థానిక వెంకటేశ్వరపురంలోని ఫ్లై ఓవర్ ప్రాంతం నుంచి కోవూరులోని జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ పనులు మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ చొరవతో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. 80 కోట్ల వ్యయంతో ఈ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు నేషనల్ హైవే అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం రోడ్డు ఆక్రమణ మార్కింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలో ఈ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నేషనల్ హైవే అధికారులు పేర్కొన్నారు.



## ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు అందజేత

**నెల్లూరు అర్బన్, ఏప్రిల్3, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌ని అంబాపురం నవాజ్‌ఖాన్ పేట భూముల పత్రాలు మరియు ఆ భూములు అంశానికి సంబంధించిన కుటుంబీకుల ద్వారా వ్యక్తి గత అర్జీలు అందజేసారు. ఈ రోజు సర్వే నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ చెప్పా రు. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్య క్షులు మోహమ్మద్ జియాఉల్‌హక్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుటనిరసన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు కొత్తూరు అం బాపురంలో నవాజ్‌ఖాన్ పేటలో ఉన్న భూము లుముస్లిం మైనారిటీలకు సంబంధించినది. పాత అడంగల్లో ముస్లిం మైనారిటీల పేర్లు పొందుపరిచి ఉన్నారు. కొందరు నాయకులు, అధికారులు ఉద్దేశ పూర్వకంగా ముస్లిం మైనారిటీల పేర్లు తొల గించారని చెప్పారు. బ్రిటీష్ ప్రభుత్వం 1923చట్టం ప్రకారం ఈ భూములుముస్లిం మైనారిటీలకు సం బంధించినది అని రికార్డు చేయడం జరిగింది. ద ఫ్రం ట్ ఆఫ్ సైంట్ జీఆర్డ్ 1951సంవత్సరంలో సెప్టెం బర్1న మద్రాస్ ప్రభుత్వంలో ఈ భూములు ము స్లింమైనారిటీల భూములని గెజిట్ నోటిఫికేషన్ విడు దల చేశారు. మరోసారి 1960లో అక్టోబర్ 16న ప్ర భుత్వం గెజిట్‌నోటిఫికేసన్ జారీచేసింది .100సంవ త్సరాలుగా దీనికి చరిత్ర ఉంది. ఈ భూములు ముస్లిం మైనారిటీలకు చెందినవని పూర్తిగా నిర్ధారిం చారు. 2008లో ఈ భూములు మైనారిటీల సం క్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వంజీఓ విడు దల చేసింది. 2014 అప్పటి నెల్లూరుజిల్లా కలెక్టర్ జానకి లక్ష్మీ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనేక సార్లు ఈ భూములు అన్యాక్రాతం చేసేదాన్ని దుర్మార్గులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. మరి ఇన్నిరికార్డులు ఉన్న తరువాత ఈ భూములు వది లేది లేదని ఎన్ని అడ్డంకులు సృష్టించినా త్యాగాలు చేసి మా భూములు మేము సాధించుకుంటామని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జియా ఉల్‌హక్ రాష్ట్ర అధ్యక్షులు ,ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మౌలానా అబ్దుల్ అజీజ్, మొహమ్మద్ ఉమర్, హాజీ మొహమ్మద్ హనీఫ్, కాంగ్రెస్ అల్లావుద్దీన్, మొహమ్మద్ షాహుల్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

